సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 20 । ఫిబ్రవరి । 2025 । పేజీలు : 18



## అక్రమంగా ఇసుక ను తరలిస్తే చర్యలు తప్పవు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




5 లో

# ఎదురుచూపులు!

ఊరిస్తున్న నామినేటెడ్, పార్టీ పదవులు

ప్రయత్నాలు ముమ్మరం చేసిన నేతలు

ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న ఆశావహులు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్: రాష్ట్రంలో పదేళ్ల తరువాత అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతలు నామినేటెడ్ పదువుల పై ఆశలు పెంచుకున్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నామినేటెడ్ పదవుల ను, పార్టీ పదవులను వెంటనే భర్తీ చేయాలని సూచించడంతో నేతలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. మొదటి దఫా పోస్టులు భర్తీ చేయగా పార్లమెంట్ ఎన్నికల తరువాత వారంతా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత ఒకటి రెండు పోస్టులను భర్తీ చేశారు. కానీ పెద్ద ఎత్తున భర్తీ జరగలేదు. ఫలితంగా అనేక చైర్మన్లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. పోస్టుల భర్తీ పూర్తయితే ఇన్నాళ్లూ తాము పడిన కష్టానికి గుర్తింపు లభించినట్లు మిగతా 2లో..

## కోల్‌బెల్ట్‌లో మర్డర్ కలకలం

ఉలిక్కిపడ్డ భూపాలపల్లి

15వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగం దారుణ హత్య

పక్కా ప్రణాళికతో కాపుకాసి దాడి

విచక్షణ రహితంగా కత్తులతో పొడిచిన దుండగులు

ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

రంగంలోకి దిగిన పోలీసులు

గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై కెసిఆర్ పై కోర్టులో కేసు వేసిన రాజలింగం

7 లో





## పర్యాటక పరంలో కోట గుళ్ళకు ప్రత్యేక స్థానం

రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కోటగుళ్లలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ల ఆవిష్కరణ

2 లో

## చిన్నారి రచనకు రక్షకులెవరు..?



అమ్మానాన్నలు మృతిచెందడంతో అనాథగా మారిన బాలిక

దయార్థ హృదయులు దయ చూపాలని వేడుకోలు

2 లో



# పర్యాటకపథంలో కోట గుళ్ళకు ప్రత్యేక స్థానం

గణపురం రూరల్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : కోటగుళ్ళకు పర్యాటక పథం లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర కోటగుళ్ళ ను సందర్శించి మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివకాల్యాణ మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాలను పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కోట గుళ్ళకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లాలోనే ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ ఆరుముల్ల ఎల్ల స్వామి, సల్వాది సురేష్, దూడపాక పున్నమ్ కొడగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎదురు చూపులు....!

మొదటి పేజీ తరువాయి..

అవుతుందని కేడర్ భావిస్తోంది. కానీ ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదనే వ్యాఖ్యలు పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నేతల మధ్య సమన్వయం కుదరకపోవడం, సామాజిక జిల్లా సమీకరణాలు సెట్ కాకపోవడం ఎవరికి వారే తాము చెప్పిన వారికే పదవులు దక్కాలి అని పట్టుబటడం వల్ల కూడా ఆలస్యం అవుతుందని నేతలే పేర్కొం టున్నారు. అయితే ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పదవువలను , నామినే టెడ్ పదవులు భర్తీ చేయాలని సూచించడం తో ఆ పార్టీకి చెందిన చాలా మంది నామి నేటెడ్ పదవుల పై అలాగే పార్టీ పదవుల పై ఆశలు పెట్టుకున్నారు. ఇన్నాళ్లు పార్టీ కోసం పని చేసిన నేతలు ఆయా పదవుల కోసం తమ గాడ్ పాదర్ల ద్వారా ప్రయత్నాలు ము మ్మరం చేశారు. అయితే పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీ దిశగా అడుగులు పడుతుండడం అలాంటి నేతలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోం ది. మొదటి నుండి పార్టీ కోసం పని చేస్తున్న నేతలెందరో నామినేటెడ్ పదువుల తో పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్నారు. నామినేటెడ్ పదవులు దక్కకుంటే కనీసం పార్టీ పదవులైనా వస్తాయన్న ఆశతో ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవడంతో ఏదో ఒక పదవి సాధించాలన్న పట్టుదలతో కొందరు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## స్థానిక పదవుల పై పలువురి దృష్టి...

త్వరలో జరిగే స్థానిక పదవుల పై పలువురు దృష్టి సారించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకమైన జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులతో పాటు ఎంపిపిలుగా, జెడ్పిటీసీ సభ్యులుగా తమ అదృష్టాన్ని పరీక్షించేందుకు పలువురు నాయ కులు సిద్దమవుతున్నారు. అయితే జెడ్పి చైర్మన్ పదవి ఈ సారి ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అవుతుందన్న దానిపై ఉత్కంఠతో ఉన్నారు. రిజర్వేషన్లు ప్రకటిస్తే దానికి అనుగుణంగా పావులు కదపడానికి చాల మంది ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎంపిపి, జెడ్పీటీసీ, పదవుల రిజర్వేషన్లు ఎప్పుడు వెల్లడవుతాయన్న దా నిపై ఆశగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావడంతో కీలకమైన స్థానిక సంస్థలను దక్కించుకునేందుకు ఆ పార్టీ నేతలు వ్యూహాలకు పదను పెడుతున్నారు. రిజర్వేషన్ అంశం కీలకంగా మారడంతో దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోనున్నారు.

# చిన్నారి రచనకు రక్షకులెవరు....?

### అమ్మానాన్నలు మృతిచెందడంతో అనాధగా మారిన బాలిక

### -దయార్థ హృదయులు దయ చూపాలని వేడుకోలు

రాయపర్తి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య): అల్లారు ముద్దుగా పెంచుకున్న కనిపించిన అమ్మానాన్నలు అనారోగ్యం పాలై ఒకరి తర్వాత ఒకరు వరుసగా మృతి చెందడంతో అనాధగా మారిన బాలిక దీన గాధ స్థితి గ్రామస్తులను కంటతడి పెట్టిస్తున్నాయి అనతి కాలంలోనే అమ్మానాన్నలు మృత్యు దేవత కౌగిలికి చేరడంతో తన భవిష్యత్తుకు దరిచూపే వారెవరు అంటూ ఆ చిన్నారి రోదిస్తున్న తీరు చూపరూలను సైతం కన్నీరు పెట్టిస్తున్నది. దారిద్య దేవతకు నిలయంగా ఉన్న తమ కుటుంబం పైనే భగవంతుడు కక్ష కట్టాడు ఎందుకు అంటూ ఆ అనాధ బాలిక చేస్తున్న ఆర్తనాదాలు ప్రతి ఒక్కరి హృదయాలను కలచి వేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక-రాజు దంపతులకు ఒక కూతురు రచన ఉంది. రాజు టెంట్ హౌస్ లో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగించేవాడు. కుటుంబ యజమాని అయిన రాజు గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురై అకాల మరణం చెందగా ఆ కుటుంబం పెద్ద దికున్ను కోల్పోయింది. రాజు అకాల మరణంతో భార్య బిడ్డలు రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో రాజు భార్య రేణుక కూలి నాలి చేసుకుంటూ కూతురు రచనను పోషించుకుంటున్నది. ఇలా జీవనం కొనసాగుతున్న నేపథ్యంలో రేణుక జీవితంలోకి మహమ్మారి రోగం టీబీ



(క్షయ) వ్యాధి సోకింది. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన రేణుక టీబి తో బాధపడుతూ ఉండేది. వ్యాధి నయం చేయించు కోవడానికి డబ్బులు లేక వ్యాధితో పోరాటం చేస్తూ బుధవారం మృతి చెందగా చిన్నారి రచన 6అనాధగా మారింది. అమ్మ నాన్నలు మృతి చెంది అనాధగా మారిన చిన్నారిని రచనను దాతలు ఆదుకోవాలని కొత్త రాయపర్తి కాలనీవాసులు వేడుకుంటున్నారు. దయార్థ హృదయులు దయ చూపి అమ్మా నాన్నల మృతితో అనాధగా మారిన రచనకు అండగా నిలవాలని కోరుతున్నారు. సహాయం చేయాలనుకునే దాతలు 9550876346,9618910215 ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని కోరుకుంటున్నారు.

# బస్టాండ్లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతులు అరెస్ట్

హనుమకొండ , ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాభై వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబందించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్య భర్తలు బొంత జ్యోతి , బొంత కిషన్ ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు. దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోక పోవడంతో పాటు, కొద్ది కాలంగా ఇరువురికి ఆరోగ్య సమస్యలు ఎదురొవ్వడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకోవడం జరిగింది. తీసుకున్న అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ళు రావడం ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్ఫారంపై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్దపడ్డారు. చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లొపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి ఉండే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు




చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ఫిబ్రవరి మాసంలో హనుమకొండ బస్టాండ్లో మూడు చోరీలకు పాల్పడి బంగారు అభరణాలు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారి ఇంటిలో భద్రపరిచేవారు. చోరీలపై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని




వినియోగించుకోని నిందితులను గుర్తించడ జరిగిందన్నారు. బుధవారం ఉదయం ఈ కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుకొండలోని ఎదైనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనుమానంతో వారి వద్ద ఉన్న బ్యాగ్ను తనిఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించినట్టు తెలిపారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్పెక్టర్ సతీష్, ఆడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్ కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్లు మహేష్,వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్ను ఏసిపి అభినందించారు.



## జవహర్ నవోదయ విద్యాలయం కోసం స్థల పరిశీలన

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పరిధిలో హనుమకొండ జిల్లాకు సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య బుధవారం పరిశీలించారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం 30 ఎకరాలు కావలసి ఉండగా గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు తయారుచేసి పంపించగా కలెక్టర్ ఆ భూములను పరిశీలించారు. విద్యాలయం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు రూపొందించిన ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సర్వేయర్ విజయభాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కమలాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి





కమలాపూర్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: కమలాపూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది ,ఇన్స్ స్పెక్టర్ కార్యాలయాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణ ని అడిగి తెలుసు కున్నారు.



# బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా కేంద్ర బడ్జెట్

### సీపీఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి



నర్సంపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య):కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని దాని నిరసిస్తూ బుధవారం రోజున నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ , దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పది సంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం.2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని .బిజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని .కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్ ఎయిర్ పోర్టు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమం లో సీపీఎం పట్టణ కార్యదర్శి , హన్మకొండ శ్రీధర్,పట్టణ నాయకులు గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, బుర్రి ఆంజనేయులు, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ ,కార్తీక్ అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ పాఠశాలల్లో స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాలు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థినులకు స్వీయ రక్షణకు సంబంధించి కరాటే, తదితర మార్షల్ ఆరట్స్ లో శిక్షణ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పీవీ రంగారావు తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో హాస్టల్ లో నిద్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి కలెక్టర్ ప్రావిణ్య బస చేయగా బుధవారం ఉదయం ఐదు గంటల నుండి మొదలైన విద్యార్థినుల దైనందిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులు ఉదయం వేళ వ్యాయామం, యోగా చేయగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి కలెక్టర్ డైనింగ్ హాలులో అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థినులతో కలిసి అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల వాతావరణం చాలా బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు, కళాశాలకు అదే విధంగా జిల్లాకు మంచి పేరుని తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుల్లోనూ, క్రీడల్లోనూ రాణించి మంచి పేరును తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులను సమకూర్చుతున్నట్లు తెలిపారు. స్కూల్, క్లాస్ లీడర్ విద్యార్థినులు బ్యాడ్జీలను ధరించి హుందాగా వ్యవహరిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తించా లన్నారు. విద్యార్థినులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పదో తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్ కలెక్టర్ అందజేశారు. అనంతరం మీడియాతో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాల కళాశాలలో 95 శాతం వరకు వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పనులు పూరయినట్లు పేర్కొన్నారు. పది రోజుల్లో మిగతా పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం కూడా పాఠశాలలో వసతులను గురించి విద్యార్థినులతో కూడా మాట్లాడినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులు అడిగిన విధంగా త్వరలోనే పాఠ శాలకు మిషన్ భగీరథ నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. పీఎం శ్రీ పథకం కింద నిర్వహిస్తున్న స్వీయ రక్షణ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. స్వీయ రక్షణ కార్యక్రమంలో పాల్గొంటుండడం ద్వారా విద్యార్థినులలో మనోధైర్యం పెంపొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. మెనూ ప్రకారం డైట్ ను అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. హాస్టల్లో అల్పా హారం, భోజన సౌకర్యాలు బాగున్నాయని చెప్పారు. హాస్టల్ లో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కాస్మోటిక్ చార్జీలను అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నా రు. గురుకుల పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఉండడంతో గ్రంథాలయా న్ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలి పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలో ఉదయం, సాయంత్రం పూటల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థినిలకు జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షలు నిర్వహించి మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్, అధ్యాపకులకు సూచించారు. క్రీడలలో రాణించే విధంగా అనేక క్రీడా పరికరాలు ఉన్నాయని, అదేవిధంగా కిచెన్ గార్డెన్ బాగుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇంటి మోడల్ నిర్మాణ పనులు పరిశీలన

**ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా**

**పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యం**

**రేగొండలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**







రేగొండ,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి మోడల్ నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి,పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని అన్నారు.పనుల్లో ఆలస్యం లేకుండా నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డిఆర్డిఓ నరేష్,తహసిల్దార్ శ్వేత,ఎంపీడీవో వెంకటేశ్వరావు,గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్








### ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్. ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య. మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబ బుధవారం తెలిపారు. జిల్లా న్యాయ సేవా సంస్థ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలమేరకు మార్చి 8 (శనివారం) జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించనున్నామని రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ కుటుంబ తగాదా కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ , ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇన్సూరెన్స్ బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులో దాఖలు కానీ కేసులు ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చుని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి ఈనెల 17 నుండే ప్రి-లోక్ అదాలత్ ను సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, పోలీస్ ఉన్నతాధికారులు షేక్ సలీమా, రవీందర్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

---

# స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోండి





### కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా

### ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

### పాల్గొన్న కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ ఎఫైర్స్ జాయింట్ సెక్రెటరీ రూపా మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా ఎంపికైన నగరాల మేనేజింగ్ డైరెక్టర్లు,కమిషనర్లు అధికారులతో జాయింట్ సెక్రటరీ బుధవారం దృశ్య మాధ్యమం ద్వారా స్మార్ట్ సిటీ పథకం క్రింద నిధుల కేటాయింపు, వినియోగం పై ఢిల్లీ నుండి సమీక్షించారు.కార్యక్రమం లో వరంగల్ నగరం నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొని స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు లో భాగం గా వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను మార్చి 2025 నాటికి పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పి ఏం సి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక ను తరలిస్తే చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కమలాపూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య :వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా ను నియంత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల, నేరెళ్ళ వాగులను సందర్శించారు. ఇసుక ను అక్రమంగా తరలించే మార్గాలపై సీఐ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

### చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సీపీ

అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో లేదో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని సూచించారు.



## ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఈటల



కమలాపూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ బుధవారం కమలాపూర్ మండలంలో పర్యటించారు. కమలాపూర్ మండల ప్రజలు ఎంపీ ఈటల రాజేందర్ కి ఘన స్వాగతం పలికారు. చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా శంభునిపల్లి, నేరెళ్ల గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలను పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. శివాజీ మహారాజ్ సాధించిన విజయాలు హిందూ సామ్రాజ్యం కోసం చేసిన కృషిని ఈటల గుర్తుచేస్తూ కొనియాడారు. ప్రతి ఒక్కరు శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కొండం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెలికే శ్రీనివాస్, జమ్మికుంట జడ్పిటిసి శ్రీరాం శ్యామ్, పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి, ప్రవీణ్ భూపతి, కనుకుంట్ల అరవింద్, పిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అవుతపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్  కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి చిరంజీవిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, భవిష్యత్తులో, బాలకిషోరం ఎదిగి, బావి భారత పౌరుడిగా, కన్న తల్లిదండ్రులకు, దేశానికి, గొప్ప వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి



### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



చిల్పూర్ , ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు అందించే ఆహారం పట్ల రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లాలోని చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామ పంచాయతీలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఎక్కడ నుంచి వచ్చారు, ఎలా చదువుతున్నారు?, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో వృద్ధిలోకి రావాలని మార్గ నిర్దేశం చేశారు.అలాగే ప్రతిరోజూ సరుకుల నాణ్యతను నిశితంగా పరిశీలించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకా హారాన్ని విద్యార్థులకు ఇవ్వాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అదే విధంగా అదే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా రైతు భరోసా పథకం కింద యోగ్యం కాని వ్యవసాయ భూములను జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సరైన విధంగా గుర్తించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ సరస్వతి,  సంబంధిత శాఖ  అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి  ఎన్నికల ప్రచారం



నర్సంపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): నల్గొండ– వరంగల్– ఖమ్మం  ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించలని  ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనీ ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించారు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం ఉంది, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శాసనమండిలో మాట్లాడినాను. మార్చి 30,2019 నుండి నేటి వరకు  నేను ఎమ్మెల్సీ గా ఉన్నాను. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని ప్రైవేట్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్, రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వ నుండి సహాకారం ఉండాలి అని నా ఆలోచన ఆ విధంగా చట్ట సభలో మాట్లాడతా. కరోనా టైం లో కూడా ప్రైవేట్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం కోసం మాట్లాడిన ఇప్పించ. సమష్టి ప్రయోజనం కోసం నేను ముందు ఉంట. నిమ్స్ ఆస్పత్రిలో బాధితులకు కోటి 20లక్షల ఎల్ ఓ సి ఇప్పించాను. ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా ప్రజలను దోచుకోవద్దు అనుకునే నేను నేను చేసిన పని నా గెలుపు కోసం పనిచేస్తుంది. ప్రవేట్ ఉద్యోగులు కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాను. మీ మనసులో ఉన్న కోరికను శాసన మండలి లో మీ గొంతు నా గొంతుగా వినిపిస్తా.నాకు ఇచ్చిన సిడిఎఫ్ నిధులను ప్రభుత్వ పాఠశాలకు, కళాశాలకు మాత్రమే ఇచ్చాను. నా గెలుపు కోసం మీరు ప్రయత్నం చెయ్యండి, మీ హక్కుల కోసం శాసనమండలిలో నేను మాట్లాడతా, రేపు జరగబోయే ఎలక్షన్లో సీరియల్ నెం 4 లో ప్రాధాన్యత (1)లో ఓటు వేసి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు.





# ప్రధాని మోడీ వల్లే దేశం సుభిక్షంగా ఉంది

- ప్రజా సమస్యల పై బిజెపి బరిగేసి కొట్లాడుతుంది
- పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి
- బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులను నిలిపే ముఖం లేదు
- నిరుద్యోగ యువత ఆలోచించి ఓటు వేయండి
- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



కమలాపూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : అభివృద్ధిలో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం పరుగులు తీస్తుందని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగబోతున్నాయని ఉపాధ్యాయులు, యువత ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడానికి సాహసం చేయడం లేదని గతంలో అధికారంలో ఉన్న సమయంలో ఉపాధ్యాయులకు డిఏలు ఇవ్వకుండా అనేక రకాల ఇబ్బందులు పెట్టిందని ఓటమి తప్పదేమోననే భయంతో అభ్యర్థులను పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి చేయకుండా కాలయాపన చేశామని గ్రహించి ఆచితూచి అడుగులు వేస్తూ అభ్యర్థిని ప్రకటించిందని కానీ ఉపాధ్యాయులు, యువత కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతో ఓటమి చవిచూడక తప్పదని పేర్కొన్నారు. 360 జీవో లో పట్టభద్రుల ఉసురు పోసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అలాంటి పార్టీని పట్టభద్రులు నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడే వ్యక్తిని గెలిపించుకోవాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగ యువత కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని వాటిని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. 310 జీవో తో పాటు అనేక సమస్యలపై బిజెపి పార్టీ ముందు వరుసలో ఉండి కొట్లాడుతుందని అలాంటి బిజెపి పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత ఆదరించాలని అన్నారు. ప్రధాని మోడీ వల్లనే దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉంటుందని పట్టభద్రులు ఉపాధ్యాయ, మేధావులు ఆలోచన చేయాలన్నారు. మండలంలో ఉన్న బిజెపి పార్టీ సైనికులు ఓటర్ల ఇంటికి వెళుతూ బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వలిగే సాంబారావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మాజీ ఎంపిటిసి కొండం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెలికే శ్రీనివాస్, సీనియర్ నాయకులు తుమ్మ శోభన్ బాబు, వెంకట్ రెడ్డి,ప్రవీణ్ భూపతి, కనుకుంట్ల అరవింద్,ఇనుగాల రత్నాకర్, బుర్ర కరుణాకర్, పిల్లి సతీష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఈటల

గజ్వేల్ మండలం జబల్పూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా జెండా ఎత్తుతున్న క్రమంలో విద్యుత్ షాక్ కి గురై లింగ ప్రశాంత్ అనే యువకుడు మృతి చెందాడు. ప్రశాంత్ మృతి పట్ల మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమని ప్రశాంత్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీనంబర్

**24/7వినియోగదారులకు అందుబాటులో**

**1912 నంబర్ కు విస్తృతంగా ప్రచారం**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



ములుగు రూరల్ , ఫిబ్రవరి 19 ( మేజర్ న్యూస్ సూర్య) : విద్యుత్ విని యోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైనసేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్యతలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912టోల్ ఫ్రీనంబర్,24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లో వోల్టేజి,బ్రేక్ డౌన్స్,ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు, వైర్లు తదితరవి,విద్యుత్ బిల్లులసమస్యలు అనగా : పేరు మార్పు,బిల్లులలో తేడాలు,బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న. విద్యుత్ మీటర్లలో సమస్యలు అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు.విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా నూతన సర్వీసు మంజూరు,సర్వీస్ క్యాన్సలేషన్. అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్న సమస్యలకు,అన్ని రకాల విద్యుత్సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందాలని కోరారు.ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలాటోల్ ఫ్రీ నంబర్ 1912ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నా మని చెప్పారు.అలాగేరైతులకు అవగాహన కల్పించడం కొరకుఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామనితెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారంకా వడానికి టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విని యోగదా రుల అభిప్రాయం సైతం తీసుకోబడుతుందని పేర్కొన్నారు. ముఖ్య మైన కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరాకు తగిన చర్యలు తీసుకో వాలని విద్యుత్ అదికారులను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విద్యుత్ శాఖ మండల ఆధికారుల ఫోన్ నెంబర్లను తెలిపారు.

1)ములుగు: 9440814942 2)మల్లంపల్లి:8333923909
3)వెంకటాపూర్:9440814859 4)గోవిందరావుపేట:94408 14857
5)తాడ్వాయి:7901678229 6)ఏటూరునాగారం:94408 14867
7)కన్నాయిగూడెం :79016 78232 8)మంగపేట :9440814941



## కెజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

శాయంపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆర్డిఓ నారాయణ, తహసిల్దార్ కరుణ సత్యానారాయణ తో కలిసి అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ ను సందర్శించి వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనాలను నాణ్యతతో వండి అందించాలని, కూరగాయలను కూడా ప్రతిరోజు ఫ్రెష్ గా తెప్పించాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి భోజనం చేశారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో తాసిల్దార్ సత్యనారాయణ తనకి చేశారు.పాఠశాలలో రాగు నీటి సమస్య ఉందని ప్రిన్సిపాల్ తెలపడంతో వెంటనే మిషన్ భగీరథ డిఈ మరియు ఏఈ తో మాట్లాడి పాఠశాలలోని నీటి సమస్యలు తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి దినచర్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అన్ని వసతులు బాగానే ఉన్నాయని విద్యార్థులు తహసిల్దార్ సత్యనారాయణకు తెలిపారు. ఈ తనిఖీల్లో రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోల్ బెల్ట్ లో మర్డర్ కలకలం





భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్: భూపాలపల్లి కోల్ బెల్టులో బుధవారం రాత్రి మర్డర్ కలకలం రేపింది.. 15వ వార్డు కౌన్సిలర్ సరళ భర్త నాగవెల్లి రాజలింగం హత్యతో భూపాలపల్లి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. భూపాలపల్లి పట్టణంలోని రెడ్డి కాలనీలో నివాసముంటున్న నాగవెల్లి రాజలింగం తన ఇంటి నుండి టీబీజీకేఎస్ కార్యాలయం సమీపంలోకి రాగానే ఫక్కా ప్రణాళికతో నలుగురు వ్యక్తులు కాపు కాసి కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో రాజలింగం అక్కడే కుప్పకూలిపోయాడు. అతడిని వెంటనే స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజలింగం భార్య సరళ కౌన్సిలర్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందింది బీఆర్ఎస్ లో ఉన్న సమయంలోనే రాజలింగం తీరు వివాదాస్పదం కావడంతో ఆ సమయంలో పార్టీ నుండి బహిష్కరించారు. అదేవిధంగా కొన్ని కీలకమైన కేసుల విషయంలో భూపాలపల్లి పోలీసులు రాజలింగంపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేశారు. ముఖ్యంగా రాజలింగం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ కంపెనీ పై భూపాలపల్లి కోర్టులో కేసు వేయడం అప్పుడు సంచలనం రేపింది. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి జరిగిన హత్య భూపాలపల్లిలో కలకలం రేపింది. నాగవల్లి రాజలింగం హత్యకు దారి తీసిన అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. మృతుడు రాజలింగంకు భార్య సరళ ఒక కుమారుడు కూతురు ఉన్నారు. హత్య సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని త్వరలో నిందితులను పట్టుకుంటామని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# జీవితంలో నిలదొక్కుకునేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఖిలా వరంగల్ ఏబీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

### 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకో వాలని పదవ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.బుధవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటు న్నారో , ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని





అన్నారు .జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు . ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూ చించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నా రు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూజిల్లా అధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించారు.పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎం ఈ ఓ , ఉపాధ్యా యులు , తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య:ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.బుధవారం జిల్లాలోని యశ్వంతాపూర్ వాగును డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదన్నారు. ఇసుక, వాగుల్లోని ఒండ్రుమట్టి తరలింపును అరికట్టేందుకు వాగుల్లోకి వెళ్ళేదారుల్లో ట్రెంచ్ లు తవ్వి ట్రాక్టర్లు వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.రఘునాథపల్లి మండలం కోమల్ల టోల్ గేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి, కట్టుదిట్టమైన నిఘాతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం రఘునాథపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తు లను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మోసిన్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పీవీ విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీవీ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం, మ్యూజియం, గ్రీనరీ, పెయింటింగ్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఆర్ట్ గ్యాలరీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులతో మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో







అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో అధికారులు స్థానికులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను నాటారు. కలెక్టర్ వెంట డిఆర్డీవో శ్రీను, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డిఈ ధనరాజ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు మేలు కలిగే బడ్జెట్



### మండల సహాయ కార్యదర్శి: గూడ సురేష్

### వరంగల్ నర్సంపేట రహదారిలో

### ఎంసీపీఐయు ఆద్వర్యంలో రాస్తారోకో

గీసుగొండ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): ప్రధాని మోడీ రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించ లేదని ఎంసిపిఐయు మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్ విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ను నిరసిస్తూ ఎంసీపీఐయు నేతలు మండలంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో రాస్తారోకో నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఎస్.ఐ ప్రశాంత్ బాబు ఎంసీపీఐయు నాయకులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మండల సహాయ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని విమర్శించారు.ప్రధాని మోడీ రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించ లేదన్నారు.విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం కుదేలవుతాయన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించారని,కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్న డిమాండ్ను పట్టించుకో లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు రవి ఎంసిపిఐయు గీసుకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు పులి చేరి సుధాకర్,యలమల గోపాల్ రెడ్డి,పెండ్యాల మల్లయ్య,కల్వచర్ల రాజమౌళి,అన్న బోయిన సాంబయ్య, కుమార్ మహిళా సంఘం సభ్యులు పెండ్యాల లలిత,మేకల పూలమ్మ, జగదాంబ,చింతల రాధా తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళలో కేడీసీ కళాశాల విద్యార్థుల బృందం పరిశోధన

### విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గండ్ర

గణపురం రూరల్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోట గుళ్ల లో హనుమకొండ కు చెందిన కాకతీయ డిగ్రీ కళాశాల బృందం విద్యార్థులు బుధవారం పరిశోధన నిర్వహించారు. కోటగుళ్లు సందర్శించిన వారు కోట గుళ్ళ ఆలయ నిర్మాణం, ఆలయం నిర్మించిన టెక్నాలజీ విధానానం పై పరిశోధన చేపట్టారు. హనుమకొండ చెందిన ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల జిజ్ఞాస ప్రాజెక్టుకు ఎంపిక కాగా ప్రాజెక్టు పరిశోధనపై హిస్టరీ లెక్చరర్ సమ్మయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశోధన చేపట్టారు. కాకతీయులు నిర్మించిన కోటగుళ్లతో పాటు రేగొండ మండలంలోని పాండవుల గుట్టలు పరిశోధించి కోటగుళ్ళ పాండవుల గుట్ట చరిత్రను మార్చి 5వ తేదీన హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన సెమినార్ లో వివరించనున్నారు.పరిశోధనకు వచ్చిన కేడీసీ విద్యార్థుల బృందాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాహుల్ ,అఖిల్, వి రాహుల్, రవీందర్ పాల్గొన్నారు.




# ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి





స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్(సూర్య): లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘనపూర్ అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్, హనుమకొండ వారిచే నేటి గురువారం డివిజన్ కేంద్రంలోని మమత హాస్పిటల్ లో నిర్వహించే ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘనపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు,శివునిపల్లి అధ్యక్షుడు మహ్మద్ దస్తగిరి బుధవారం తెలిపారు.పాత గాంధీ చౌరస్తా వద్ద గల మమతా హాస్పిటల్ లో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించబదుతుందన్నారు.ఈ శిబిరంలో పరీక్షలు చేసి కంటిలో దుర్మాంసం పెరిగినవారికి ఉచితంగా హన్మకొండలోని శరత్ కంటి ఆసుపత్రి యందు ఆపరేషన్ చేయబడునని పేర్కొన్నారు. వీరిని స్టేషన్ ఘనపూర్ నుంచి ఆసుపత్రి వారు వారి వాహనములో తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయించి రెండు రోజులు వారి ఆసుపత్రిలో ఉంచుకొని తగిన మందులు ఇచ్చి తిరిగి వారి వాహనములోనే ఘనపూర్ వరకు పంపిస్తారని తెలిపారు. కావున ఆపరేషన్ చేయించుకునేవారు తమ వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు అలాగే రెండు రోజులకు సరిపడ బట్టలు తీసుకొని వెళ్ళవలెనని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగము చేసుకోవాలని వారు తెలిపారు. మండలంలోని గ్రామ పెద్దలు,ప్రజా నాయకులు, యువకులు అవసరార్థులను గుర్తించి వారికి అవగాహన కల్పించి శిబిరానికి పంపించవలసినదిగా నిర్వాహకులు కోరారు



## ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

గీసుగొండ ఫిబ్రవరి19 మేజర్ న్యూస్ (సూర్య)ఛత్రపతి శివాజీ మహారాజ్ అందరికీ ఆదర్శమని,ఆయన చివరి రక్తపు బొట్టు వరకూ హిందూ సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అని ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షులు రంపిస శోభన్ బాబు అన్నారు.బుధవారం మండలంలోని ఊకల్ వద్ద ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయ చైర్మన్ బాబురావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కందం రాజేశ్వరరావు,కోశాధికారి సాపిత రాజగోపాల్,కార్యదర్శి డోలే రాజేందర్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల దీవెనలతో

## అందరూ సంతోషంగా ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం రూరల్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : గ్రామదేవతల దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గత రెండు రోజులుగా పండుగ వాతావరణంలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు నిర్వహిస్తుండగా బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామదేవతల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మి, భూలక్ష్మి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### చత్రపతి శివాజీ పోరాటాలు ఎంతో పూర్తిదాయకం

### ఆరే కులం ను ఓబీసీ జాబితాలో చేర్చాలి

### ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ

కమలాపూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కదం రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరే కులస్తులను ఓబీసీ జాబితాలో





చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆరే కులస్తుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికై ముందుండి కొట్లాడుతామని అన్నారు. ఆరే కులస్తులను ఓబీసీలో చేర్చాలని ఇప్పటికే మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. హైదరాబాద్ లో ఆరే కుల భవనం కోసం నిర్విరామ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆరే కులస్తుల ఐక్యతతోనే ఏదైనా సాధించగలమని ఆరె కులస్తుల సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా నిర్వహించే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెండా రాజేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ,మాజీ జెడ్పిటిసి లాండిగే కళ్యాణి లక్ష్మణ్ రావు, పంగిడిపల్లి ఆరే కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాసుపాటి వీరేశం, మాజీ సర్పంచులు ఉపాసి తిరుపతి, చెలికే శ్రీనివాస్, నాయకులు మోకిడే వెంకటేశ్వర్లు, గుండెకారి రాజేశ్వరరావు, తిప్పారపు యుగేందర్, పుస్కారి రాంబాబు, వలిగే సోమరావు, కాల్వల సాంబయ్య, రాజేష్, అముదాపురం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

### - పూలమాలవేసి నివాళులర్పించిన ఆరె కులస్థులు



ములుగు రూరల్, ఫిబ్రవరి 19 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహ్మద్ గౌస్ పల్లిలో హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆరె కులస్థలు, పెద్దల సమక్షంలో వివాజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. చత్రపతి శివాజీ భారతదేశంలో మరఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొఘలులను ఎదిరించి మరఠా వీరుడుగా కీర్తిప్రతిష్ఠలు పొందాడన్నారు. వందలాది రాజ్యాలను జయించిన శివాజీ మహిళలపట్ల అత్యంత గౌరవాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం హిందూ ధర్మానికి ప్రతీకగా పేర్కొన్నారు. యువత శివాజీ మహరాజ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుడుతాల రమేష్, సూరపు యువరాజు, తిప్పారాపు కిషన్ రావు, ఇరువల యుగేందర్, వజ్జిరి చందు, బాసిడి తిరుపతి, సురవు రాజన్న, వజ్జిరి నాగరాజు, నేపాల్, తదితరులు పాల్గొన్నారు.



# నేడే మెగా కంటి వైద్య శిబిరం

### ఉచిత కంటి పరీక్షలు, సర్జరీ సద్వినియోగం చేసుకోగలరు

### కంటికి రెప్పలా వెలుగు నివ్వడమే లక్ష్యం

### సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్

ఏటూరునాగారం. ఫిబ్రవరి 19.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ఆధ్వర్యంలో శంకర ఐ హాస్పిటల్ వారి సహకారంతో నాలుగవ విడత ఉచిత కంటి పరీక్షలు మరియు సర్జరీ నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్బంగా చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ ఏటూరునాగారం సబ్ డివిజన్ పరదిలో కంటి సమస్యలతో బాధపడుతున్నారని సర్జరీ చేయించుకోవాలంటే ఆర్థిక స్తోమత కూడా ఇబ్బందిగా ఉందని శంకర ఐ హాస్పిటల్ సహకారంతో ఏ ఒక్క రూపాయి లేకుండానే ఇప్పటికే మూడు విడుతలగా 120 మందికి కంటి సర్జరీ చేపించడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలు కంటి సమస్యలతో ఉండవద్దని కంటికి రెప్పలా కాపాడుకోవడమే మా లక్ష్యాన్ని అందుకే ప్రతి నెల మూడో గురువారం భోజన వసతి కల్పించి కంటి పరీక్షలు నిర్వహించి శంకర ఐ



హాస్పిటల్ వారి ప్రత్యేక బస్సులో హైదరాబాద్ కు తరలించి మర్సటి రోజు సర్జరీ చేపించి మళ్లీ వారి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత కూడా తీసుకున్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిందుకూరి వెంకట్రావు, బచ్చు సతీష్ కుమార్, పర్వతాల కుమార్, చింతలపల్లి మైనర్ బాబు,కడివెండి నరసింహ చారి, అటిక సతీష్, ఎగ్గడి జగదీష్, ఆకుల వెంకటరామ నరసయ్య, కోడం ప్రశాంత్,వావిలాల గౌరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు ప్రాదాన్యత కల్పిద్దాం

### రాష్ట్ర అద్యక్షుడు ప్రతపగిరి విజయ్ కుమార్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి19 మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు ప్రాదాన్యత కల్పించి శాసనమండలి కి పంపాలని తెలంగాణ రాష్ట్ర బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతపగిరి విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ లో రాష్ట్ర కార్యదర్శి గోగికార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులగా తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ గా డా. కొలిపాక వెంకటస్వామి ని గెలిపించాలని కోరారు.ఈ సందర్బంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్రా వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో బిసిలు వెనుకబడి వున్నారని అన్నారు.రాష్టం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శిలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులు గా రావాల్సిన అవసరం ఉందని అన్నారు.డా. కొలిపాక వెంకటస్వామి అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు



చేస్తూ,డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తున్న అలాంటి వ్యక్తి ని,నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన అతన్ని తప్పకుండా శాసనమండలి కి పంపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర,రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు,బేతి రాజు పద్మశాలి, ఎదులాపురం బ్రాహ్మచారి, ఆరికల రవి నేత, నాయకులు అల్లేపు శ్యామసుందర్ వడ్డెర,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పాలనాధికారి గురువైన వేళ

### గణితం, విజ్ఞాన శాస్త్రంపై

### పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. టేబుల్స్ ఎంతమందికి వస్తాయి, పలు విద్యార్థులను 9, 11,12, 13, 14వ టేబుల్ ను చదవాలని అడుగగా.. వారు సరిగ్గా చెప్పడంతో ఎంతగానో సంతోషించి, అభినందించారు. కొంతమంది విద్యార్థులు తడబడటంతో నిరంతరం టేబుల్స్ ను సాధన చేయాలని, చక్కగా చదువుకోవాలని సూచించారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతుల్లోని విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ఈ నేపథ్యంలో మాక్ టెస్టులో ఎన్ని మార్కులు వచ్చినాయని, పది ఫలితాల్లో 500, 540కి పైగా మార్కులు ఎంతమంది సాధిస్తారు, విజయోస్తు స్టడీ మెటీరియల్ ను ప్రతిరోజూ సాధన చేసి, మార్చ్ చివరికల్లా పూర్తిచేయాలని సూచించారు. గణితంలోని సెట్స్, ట్రిగనామెట్రీ, మెన్సురేషన్, రియల్ నంబర్స్, లీనియర్ ఈక్వేషన్స్, జామెట్రీ, పాలినామియల్స్, వంటి తదితర అంశాలపై, అలాగే విజ్ఞాన శాస్త్రం





సబ్జెక్టులోని రసాయన శాస్త్రంలోని పలు అంశాలపై గురువుగా మారి, సైన్ టీటా, కాస్ టీటా, కొసిక్ టీటా టేబుల్ ను, మిగతా అంశాలను వారికి క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా బోధించారు. ఈ క్రమంలో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూనే.. ఎలాంటి ఒత్తిడికి గురువ్వకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున ప్రత్యేక తరగతుల్లో సబ్జెక్టుల వారీగా సాధన చేయించి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా సన్నద్ధమవ్వాలని, విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని తెలిపారు. మానసిక ఒత్తిడిని దరిచేరనివ్వొద్దని, పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఈ మేరకు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని, ఆత్మవిశ్వాసాన్ని మరింతగా నింపారు. విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి కుమార్, ఏటీపీ ఆర్. శ్రీనివాస్, డీడబ్ల్యూ జవహర్ లాల్, సీనియర్ ఫ్యాకల్టీ స్లీవరాజు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### హనుమకొండ పరిధిలో స్మార్ట్ రోడ్ల పరిశీలన



వరంగల్ , ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా జిడబ్ల్యూ సి పరిధిలోస్మార్ట్ సిటీ పథకం క్రింద కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ ఫేజ్ -1 లో సిసి రోడ్ ను, వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులు, 52 వ డివిజన్ రాజాజీ నగర్ కల్వర్టు పనులు, నయీం నగర్ లో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, పద్మాక్షి టెంపుల్ రోడ్డు యందు సిసి రోడ్డు డ్రైన్ పనులను కమిషనర్ కొలతల ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర , డి ఈ లు రవి కిరణ్, అజ్మీరా శ్రీకాంత్ , స్మార్ట్ సిటీ పిఎంసి భాస్కర్ రెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



# అనుచిత వాఖ్యానాలు సరికాదు



### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్

### స్థాయిని మరిచి విమర్శించడం సరైనది కాదు

### బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి

టేకుమట్ల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అనుచిత వాక్య నాకు చేయడం సరి అయినది కాదని, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బీమా, రైతు భరోసా, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, నాణ్యమైన 24 గంటల విద్యుత్తును అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పై అవగాహన లేని వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంక రమణారెడ్డి పై అసత్యపు ఆరోపణలు చేయడం సరి అయినది కాదని, మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డిని విమర్శించే వ్యక్తులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి గత ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, స్థాయిని మరిచి విమర్శించడం సరైనది కాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు...

#### స్థాయిని మరిచి విమర్శించడం సరి అయినది కాదు...

భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డిని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యానాలు చేయడం సరి అయినది కాదని, గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూపాలపల్లి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని, గడిచిన 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంతగా వ్యతిరేకత మొదలైందో విమర్శలు చేసే నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని, భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన వ్యక్తిని, రైతుల కష్టాలు తెలిసి ప్రతి సంవత్సరం యాసంగి సీజన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి చలువాగు మానేరు వాగుల్లో నీరును విడుదల చేసేవారని, అలాంటి రైతు కష్టాలు తెలిసిన రైతు బాంధవుణ్ణి విమర్శించే అర్హత మండల స్థాయి నాయకులకు లేదని, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి అన్నారు. భూపాలపల్లి మాజీ శాసనసభ్య లు గండ్ర వెంకటరమణారెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ లు ఆది సునీత రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఉద్ద మారి మహేష్ యాదవ్, పొన్నం కోమల చంద్రయ్య, బి ఆర్ఎస్ మండల నాయకులు బందెల నరేష్, గువ్వాడి లక్ష్మణ్, నేరెళ్ల రామకృష్ణ, వరదాచారి, రెడ్డి రాజుల రాజు, ఎండి అక్రమ్, బోనాల సతీష్, గొల్లపల్లి రఘుపతి, టేకుమట్ల ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ హాస్టల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### నిర్వహణలో నిర్లక్ష్యంపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని డిఏస్సిడిఓ కు ఆదేశాలు జారీ



వరంగల్, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ రాం నగర్ ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహాన్ని సాయంత్రం 5 గంటలకు చేరుకొని రాత్రి 8.30 గంటల వరకు విద్యార్థులతో గడిపి వారి తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులతో హాస్టల్లోని వంటగది, వంట చేసే తీరును, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజిస్టర్ లను పరిశీలించి సక్రమంగా నిర్వహించకపోవడం,వాడెన్ 24 గంటలు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిఏస్సిడిఓ ను విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కుక్ ఆరు గంటలకే రాత్రి భోజనం వండుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కుక్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని రాంనగర్ నుండి వరంగల్ కు మార్చాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిప్యూటీ సీఈఓ ను ప్రత్యేక అధికారిగా నియమించి హాస్టల్ లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీర్చి దిద్దాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ వాసుమతి , హాస్టల్ వార్డెన్ హరిత తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులో లేని వ్యవసాయ శాఖ అధికారులు




తరిగొప్పుల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : వ్యవసాయ అధికారులు సమయపాలన పాటించ పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తరిగొప్పుల వ్యవసాయ శాఖ కార్యాలయం ఉదయం 11:16 నిమిషాలైనా కూడా ఒక్క అధికారి కూడా అందుబాటులో లేరని తరిగొప్పుల మండల రైతులు తెలిపారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు తమ ఖాతాలో డబ్బులు జమ కాలేదని బ్యాంకుకు వెళితే బ్యాంకు అధికారులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు వద్దకు వెళ్లి సరిచూసుకోవాలని తెలిపారు ప్రతిరోజు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు అధికారులు లేకపోవడంతో ఏమి చేయాలో ఒక చూసి చూసి ఇంటికి వెళ్తున్నారు ఇలా ప్రతిరోజు ఇలాగే జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చదువుకున్నవారైతే నేమో చరవాలని ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటారు మాలాంటి వారికి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### తాటి బాల్ లింగయ్య గ్రామం తరిగొప్పుల




గత రెండు రోజులుగా వ్యవసాయ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్న ఆఫీసు మాత్రం తెరవలేదని మాలాంటి వారికి సమాచారం ఎలా తెలుస్తుంది ఇప్పటికైనా అధికారులు అందుబాటులో ఉండి రైతులకు న్యాయం చేసేలాగా చూడాలని వారు తెలిపారు

### తాటి కనకరాజు అక్కరాజు పల్లి



ఉదయం 10:00 నుండి అధికారుల కోసం నిరీక్షిస్తూనే ఉన్నాడు బ్యాంకు వెళ్ళగా నగదు జమ కాలేదని బ్యాంకు అధికారులు అన్నారు వ్యవసాయ శాఖ కార్యాలయం వెళ్లి అధికారులు సంప్రదించాలని వారు సూచించారు దీంతో అతడు ఉదయం 10 గంటల నుంచి 11 దాటిన అధికారులు రాలేదని వారు తెలిపారు

# రహదారిపై చిరు వ్యాపారులకు పెను సవాల్ గా మారిన అంగడి



### అమ్మో బుధవారం అంగడి అంటూ భయాందోళనలో వాహనదారులు

### ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నా కూడా

### ప్రధాన రహదారికి ఇరువైపుల సంత

### చిరు వ్యాపారులకు ఇబ్బందిగా మారిన ఇనుగుర్తి అంగడి

### దశాబ్దాలు గడుస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారులు

### సంవత్సరం కావస్తున్న వేలంపాటకు నోచుకోని అంగడి



ఇనుగుర్తి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య):సాధారణంగా అంగడి లేక సంతలు గ్రామాల్లో వారంలో ఏదో ఒక రోజు విశాలమైన ప్రదేశంలో గాని ఊరి చివరన ఒక ప్రత్యేక స్థలంలో కూరగాయల మరియు వివిధ రకాల చిరు వ్యాపారస్తులతో గ్రామపంచాయతీ ఆధీనంలో అంగడిని నిర్వహిస్తూ ఉంటారు.అయితే ఇనుగుర్తిలో మాత్రం ప్రతి బుధవారం ఎప్పుడు రద్దిగా ఉండే ప్రధాన రహదారికి ఇరువైపులా చిరు వ్యాపారస్తులతో అంగడిని నిర్వహిస్తూ బుధవారం వస్తే అమ్మో బుధవారం అంగడి అని అటు చిరు వ్యాపారస్తులు ఇటు వాహనాదారులు భయాందోళనలు చెందే విధంగా గందరగోళంలో అంగడి నిర్వహణ కొనసాగుతుంది.సాయంత్రం అయితే చాలు ఒకవైపు నుండి గ్రానైట్ రాళ్లను మోసుకెళ్ళే భారీ వాహనాలు మరోవైపు నుండి గొర్రెల మందలు ఒకే సమయంలో రోడ్డుపైకి రావడంతో విపరీతమైన ట్రాఫిక్ అంతరాయం కలిగి ఇతర వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా రోడ్డంతా కూరగాయలు కొనే జనంతో వాహనాలతో గొర్లతో కిక్కిరిసిపోయి ఉంటుంది.ఇదే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే మాత్రం అంబులెన్స్ రావడానికి గాని వెళ్లడానికి గాని వీలు లేకుండా ఉంటుంది.రహదారికి ఇరువైపులా అంగడిని నిర్వహించడంతో అటు వ్యాపారస్తులు ఇటు వాహనదారులు మధ్యలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.అంతేగాక వాహనాల రాకపోకలతో ఏర్పడిన దుమ్ము,దూళి రోడ్డుకు ఇరువైపులా అమ్ముకునే కూరగాయలపై పేర్కొపోయి వాటిని తినడంతో అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది.దశాబ్దాలు గడుస్తున్నా ఒకవైపు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతున్న కూడా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.ఇదిలా ఉండగా అంగడి వేలానికి దాదాపు సంవత్సరం కావస్తున్న వేలం నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారు.కావున అంగడి వేలాన్ని నిర్వహించి ఒక ప్రత్యేక స్థలంలో అంగడిని ఏర్పాటు చేసి చిరు వ్యాపారస్తులు తమ సరుకులను అమ్ముకునే విధంగా అన్ని రకాల సౌకర్యాలతో పాటు త్రాగునీరు,మరుగుదొడ్లు మరియు విద్యుత్ సదుపాయాలను కల్పించాలని మండలంలోని మేదావులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు.రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్న ఈ రోజుల్లో రోడ్డు మీద సంత నిర్వహించడం మంచిది కాదని భావిస్తున్నారు.ఎంత త్వరగా సంతను ప్రభుత్వ ఖాళీ ప్రదేశంలోకి మారిస్తే అంత మంచిదని అంటున్నారు.



## ప్రధానోపాధ్యాయుని దాతృత్వం

**సొంత నిధులతో పాఠశాలకు రంగులు**

**రంగులతో మెరుస్తున్న బోడగుట్ట**

**తండ ప్రాథమిక పాఠశాల.**






కేసముద్రం,ఫిబ్రవరి 19: కేసముద్రం మండలంలోని పీక్లా తండ శివారు బోడ గుట్ట తండ ప్రాథమిక పాఠశాల భవన సముదాయం పెయింటింగ్ తో కళకళలాడుతోంది. ఆ పాఠశాలలో పని చేస్తున్న ప్రధానో పాధ్యాయుడు డి.వి. రమణ తన సొంత నిధులు రూ. 25 వేలతో పాఠశాలకు రంగులు వేయించాడు. మూడు గదులు, ప్రహరి వంటగది, కిటికీలు, తలుపులు, జెండా గద్దె, మూత్రశాలలు అన్నింటికి వివిధ రంగులతో కూడిన పేయింటింగ్ వేయించి తన దాతృత్వాన్ని చాటు కున్నారు.పాఠశాల గదులు రంగులు వెలసి పేలిపోయి నట్లు ఉండడంతో తన సొంత ఇల్లులా భావించి రంగులు వేయించడం ఆయన పెద్దమనసును చాటుతుంది.పాఠశాల సహ ఉపాధ్యాయుడు గనె యాదగిరి తనకు అన్ని విషయాల్లో సహకరిస్తు న్నారని ఈ సందర్భంగా హెచ్.ఎం. డి.వి.రమణ తెలిపారు.

## స్నేహితుడి అనారోగ్యంలో చేయూతనందించిన

**చిన్ననాటి స్నేహితులు**

**.1997- 98సంవత్సరపడవ తరగతి విద్యార్థులు**



నెల్లికుదురు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్(సూర్య) స్నేహితుడిఅనారోగ్యంలో చేయూతనందించినచిన్ననాటి స్నేహితులునిజమైన స్నేహం బంధాన్ని చాటారనిఅన్నారు.బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలోగతంలో గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1997- 98 సంవత్సరఏడవ తరగతి విద్యార్థులలో భూతం నాగయ్య అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొనిచిన్ననాటి స్నేహితులు11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.తనతో మేము అందరం ఉన్నాం అంటూ బాధితులకిధైర్యం చెప్పారు.అనంతరం వారు మాట్లాడుతూ త్వరగా నాగయ్య కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాశమల్ల అశోక్,కాగిత శ్రీను,పాశం అశోక్,ఆకుతోట అశోక్,మల్యాలయాకేందర్,భీమయ్య,కొయ్యాడి సుధాకర్,కర్ణాకర్,లెనిన్,శ్రీనుతదితరులు ఉన్నారు.

# వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



పురుషోత్తం, మహబూబాబాద్ జిల్లా పరిషత్ సీఈవో

ఇనుగుర్తి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం త్రాగునీటిపై జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి కొరత ఉన్న గ్రామాల్లో బోరు బావుల ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు త్రాగునీటిని అందించాలని అన్నారు.బకాయి ఉన్న ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేయాలని అదేవిధంగా త్వరలోనే రేషన్ కార్డ్ మరియు ఇందిరమ్మ ఇండ్ల రెండవ జాబితా వస్తుందని దాన్ని పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని కార్యదర్శులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్ మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నడి కూడలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





నడి కూడ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండల కేంద్రంలో ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు ఏ%శీ%డిగ నాగేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు లోపటి నాగేష్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహలరావు .గ్రామ కమిటీ మెంబర్స్ గ్రామ కమిటీ పెద్దలు గౌరవ అధ్యక్షులు కుడ్ల రవి. ఉపాధ్యక్షులు లోకటి శ్రీనివాస్ .ప్రధాన కార్యదర్శి కుడ్ల యుగేందర్. మరియు వా%శీ%కే రాజయ్య. కుడ్ల సంజీవరావు. ఇరువాల. కృష్ణకాంత్. దిలీప్ . వంకే రాజు. మోగిడి రాజు. కుడ్ల రాము. కుడ్ల అర్జున్. తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు చత్రపతి శివాజీ




**చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో**

**శివాజీ జయంతి వేడుకలు**

**ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్**

నడి కూడ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ శివాజీ నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పని పట్ల అంకిత భావం కలిగి ఉండడం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని, భారతదేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్ప రాజుగా చేశాయని అన్నారు. అంతేకాకుండా యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్ర గణ్యుడని, మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠ మయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడని,ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుబడిన గొప్ప దేశభక్తుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, లకావత్ దేవా, కంచరాజు కుమార్ అంగన్వాడి టీచర్స్ బీముడీ లక్ష్మి నందిపాటి సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హసన్పర్తి లో చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలు



హసన్పర్తి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తిలో బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రైల్వే బోర్డ్ మెంబర్ మేకల హరిశంకర్ మాట్లాడుతూ.. భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన దీరుడు, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ గారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మార్పెల్లి రామచంద్రారెడ్డి గారు, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్,మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, ఆర్మీ శ్రీనివాస్, చెన్నూరి రవీందర్,శీలం బిక్షపతి, కందుకూరి శ్రీకాంత్,వేల్పుల మహేందర్, పెద్దమ్మ కుమారస్వామి, మారం రాజేష్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంబర్కర్ సాయి, రామిశెట్టి అశోక్, చొక్కాం మహేందర్, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కేఎం టివి ఆధ్వర్యంలో త్వరలో ఠాను నాయక్ సినిమా



పాలకుర్తి పిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ జీవిత చరిత్ర ఆధారంగా కేఎం టివి ఆధ్వర్యంలో సినిమాను రూపొందించడానికి దేవరుప్పుల మండలం,ధర్మాపురం గ్రామానికి వెళ్ళి ఠాను నాయక్,దర్గ్యా నాయక్ కుటుంబసభ్యులను కలిసి ఠాను నాయక్ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తీరును వారి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్న కేఎం టివి చిత్రబృందం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మహా వీరుడు ఠాను నాయక్ జీవిత చరిత్రను సినిమాగా రూపొందిస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ బృందం మహ్మద్ ఖాసిం,భాస్కర్, రాజేష్,మాన్యపు భుజెందర్,దర్గ్యా నాయక్ కుటుంబ సభ్యులు శ్రీనివాస్,జ్యోతి,శక్రు,సోంలా, ఠాను,దర్గ్య, దాన్యా,తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన కూతుళ్లకు ఆసరాగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



పాలకుర్తి పిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన కర్ణకంటి రాజేష్ (బైక్ మెకానిక్) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను యాట మల్లేశ్ (నాని దాబా) సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ జీడి హరీష్,ప్రతినిధులు ఒగ్రె కుమారస్వామి ,మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న జబర్దస్త్ రాజమౌళికి ఘనసన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ (సూర్య ):గౌరవ డాక్టరేట్ అందుకున్న జబర్దస్త్ రాజమౌళిని పురప్రముఖులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. బుదవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో జర్నలిస్ట్ గుండెల రాజు సారథ్యంలో కొమిరె సాకి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ సంగీత దర్శకుడు బోలెశావలి హాజరై మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన గడ్డం రాజమౌళి సక్సెస్ కు మారుపేరుగా నిలిచారన్నారు. ఎక్కడో మారుమూల జంగిలిగొండ గ్రామం నుండి అంచెలంచెలుగా ఎదిగి వెండితెరపై నవ్వుల జల్లు కురిపిస్తున్న రాజమౌళికి గౌరవ డాక్టరేట్ రావడం ఒక కళాకారునికి దక్కిన అరుదైన గౌరవం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దేవరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తనజీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో వెండితెరపై నటునిగా రాణించడం గొప్పవిషయమన్నాడు.నటునిగానే కాకుండా ఎంతోంది నిరుపేదలకు సహాయసహకారాలు అందిస్తూ తన ఉదారతను చాటుకున్న మంచి మనిషి అని ప్రశంసించాడు. తన అభినయంతో నవ్వులు పూయించే రాజమౌళి ఎంతోమంది కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారన్నాడు.సిపిఎం నాయకుడు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ గడ్డం రాజమౌళి మానుకోట కళారంగానికే మకుటాయ మానంగా నిలిచారన్నాడు. బుల్లితెరనుండి వెండితెరపై తన హాస్య నటనా ప్రావీణ్యంతో మన ప్రాంతానికి గొప్ప పెరు,గుర్తింపు తెచ్చాడన్నారు.సిపిఐ నాయకులు విజయ్ సారథి మాట్లాడుతూ మారుమూల పల్లెనుండి టాలీవుడ్ లో గొప్ప క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తున్న గడ్డం రాజమౌళికి మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ నటుని అవార్డు రావాలని ఆకాంక్షించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ డా. పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జబర్దస్త్ రాజమౌళిని గతంలోనే మున్సిపాలిటీ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్నామన్నాడు. ఎన్నో ప్రజాయుత చైతన్య కార్యక్రమాలు నిర్వహించి రాజమౌళి సందేశం ద్వారా సమాజమార్పుకు నాంది పలికామన్నారు.అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర అధ్యక్షుడు కొమిరె వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమ ఆద్యంతం ధూంధాం పాటలతో హోరెత్తించారు. స్నేహితులు, అభిమానులు గడ్డం రాజమౌళి దంపతులను గజమాలతో సత్కరించి శాలువాలతో జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా అజయ్ సారథి, శంతన్ రామరాజు, కూతురు సత్యనారాయణ, గిద్దె రాం నర్సయ్య, బండ వెంకన్న, కంబాలాపల్లి సత్యనారాయణ, డా. పరికిపండ్ల అశోక్, జానీ, ఐలేష్ తో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన నేతలను టార్గెట్ చేసిన కాంగ్రెస్

## కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ను అరెస్ట్ చేయాలి.

## బిఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్



పాలకుర్తి పిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ బహుజన నాయకులను టార్గెట్ చేసిందని బిఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ అన్నారు.పాలకుర్తి మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు బహుజన నాయకులను టార్గెట్ చేసిందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహెన్ జి కుమారి మాయావతి ని చంపేయాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజు మరియు కాంగ్రెస్ నీచ రాజకీయాలను బహుజన సమాజం చూస్తూ ఊరుకోదు అన్నారు,నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాళు వేసిన చరిత్ర కాంగ్రెస్ దని.. నేడు బహుజన సమాజాన్ని రాజ్యాధికారం దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహన్ జి కుమారి మాయావతి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. జై భీమ్ జై మండల్ అనుకుంటూన్న కాంగ్రెస్ ఆ నినాదాల వెనుక దళితులపై కుట్ర చేస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈ సి మెంబర్ బండిపెల్లి యాదగిరి , తుటి భాస్కర్, చిటూరీ ప్రభాకర్ మహారాజ్ ,రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫామ్




దామెర:సూర్య(మెజర్ న్యూస్)మహిళా శిశు సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా, ఐసిడిఎస్ పరకాల దామెర సెక్టార్ లోని దామెర,లేదెళ్ళ సింగరాజుపల్లి, పులుకుర్తి,కొగిల్వాయి, వెంకటాపూర్ గ్రామాలలోనిఇరవై అంగన్వాడి కేంద్రాలలోని సుమారు మూడు వందల మంది స్కూల్ చిన్నారులకి మహిళా శిశుసంక్షేమశాఖ నుండి నూతనంగా రూపొందించిన యూనిఫామ్ ఇవ్వడం జరిగింది.నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా తీర్చిదిద్దడంలో భాగంగా అంగన్వాడి చిన్నారులకి ఆటపాటలతో విద్యను అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలనుఆహ్లాదకరంగా ఆకర్షణీయంగా మార్చడంతో పాటు చిన్నారులకు యూనిఫామ్ అందివ్వటం జరిగింది.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో సౌకర్యాలు కలిపిస్తూ ఆకర్షణీయంగా రూపుదిద్దడం జరుగుతుందని ప్రజలందరూ కూడా ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంపూర్ణ భాల్యభివృద్ధిని అందించటం జరుగుతుందని దామెర సూపర్వైజర్ రాణి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో దామెర అంగనవాడి టీచర్స్ వాణి,శోభారాణి, కోమల,రజిత,వనజ, గౌరీ,రమ,ఫాతిమా పుష్పలీల,జయ పాల్గొనడం జరిగింది.

# బిజెపి పార్టీ కి సంపూర్ణ మద్దతు ఇస్తున్న ప్రజలు





## మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్

## విద్య వ్యవస్తను ఆగం చేయడంలో

## బిఆర్ఎస్, కాంగ్రెస్ ది ఒకే వైఖరి

## గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణ లో రైతులకు తీవ్ర నష్టం

## వరంగల్ ఓ సిటీ లో మీడియా సమావేశంలో హాట్

## కామెంట్స్ చేసిన ఈటెల

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి19 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడికి పోయినా ప్రజలు బిజెపి పార్టీ కి పూర్తి మద్దతు ఇస్తున్నారని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు.బుదవారం వరంగల్ ఓ సిటి లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు %ఢ% మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం కు పోతే ప్రజలు, ఓటర్లు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని అన్నారు.ఇగ బిఅర్ఎస్, కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ఓటర్లు లేరని అన్నారు.విద్య వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని, అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోంది ఈటెల అన్నారు.బి ఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోందని తెలిపారు.పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3రెట్లు అధికంగా ఇవ్వాలి,కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని,నేషనల్ హై వే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే,కేంద్రం డబ్బు లు చెల్లిస్తుందని గుర్తుచేశారు.గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్న,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.ఈ విషయం లో కేంద్రం పై బురద జల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని ప్రజలు గమనిస్తున్నారని వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నాం ,సర్వే మళ్లీ చేయాలని లేదంటే రైతుల తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణణ చేసే పరిస్థితి లేదని,కులగణణకు భాజపా వ్యతిరేకం కాదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కులగణణకు చట్టబద్ధత ఉందా..!ఒక వేళ ఉంటే ఇచ్చిన హామీ కి కట్టుబడి కులగణణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలని అన్నారు.ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ నగర అభివృద్ధికి తట్టెడు మట్టి కూడా పోలేదని,అది కాగా అధికార బలంతో కార్మికుల భవనాలను కూడా అధికార పార్టీ నాయకులు కబ్జా చేసే ప్రయత్నాలు చేసిన విషయం కూడా అందరికీ తెలిసిన విషయమే గుర్తుచేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో, రోడ్ల విషయంలో, భద్రకాళి చెరువు విషయంలో అన్నిట్లోనూ కాంగ్రెస్ విఫలమవుతుందని అన్నారు.కవలం ప్రజల సమస్యలు తీర్చగలిగేది బిజెపి పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు గంట రవి, సంతోష్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, జిల్లా కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బైరి మురళీకృష్ణ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, తదితర బిజెపి నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయ మహారాజు వివాహవేడుకల్లో పాల్గొన్న బిజెపి శ్రేణులు



తొర్రూర్ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) ఓరుగల్లు రాజధానిగా చేసుకుని పరిపాలించిన కాకతీయుల వారసులు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని బస్తర్ ప్రాంతంలో స్థిరపడి జగదల్ పూర్ కేంద్రంగా రాజ్య పాలన చేశారని వారి వారసులలో ప్రస్తుతం కాకతీయ మహారాజు కమల్ చంద్ర బాంజ్ దేవ్ వివాహ వేడుకల్లో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, గోసేవ తెలంగాణ ప్రాంత సదస్యులు డా. గుమ్మడవెల్లి శ్రీనివాస్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత లోక్ కళ తెలంగాణ ప్రాంత కో కన్వీనర్ మంగళంపల్లి శ్రీహరి, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ ,మాచర్ల ఉదయకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ పట్టివేత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య):అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ ని ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుండడంతో మట్టిలోడు ఉన్న లారీని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మట్టి అక్రమ రవాణా చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పాలకుర్తి క్షేత్రాన్ని పట్టించు కోవాలి

## తెలుగు విశ్వవిద్యాలయానికి

## పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

## సాహితీవేత్త క్యామ వెంకటేశ్వర్లు



పాలకుర్తి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య)స్వయంభూ సోమేశ్వర స్వామి నిలయం, మహాకవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలం అయిన పాలకుర్తి క్షేత్ర అభివృద్ధిని ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు మరింత పట్టించుకోవలసిన అవసరం ఉందని సాహితీవేత్త, ఎంప్లాయీస్ వాయిస్ సంపాదకులు క్యామ వెంకటేశ్వర్లు అన్నారు. క్యామ వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులతో కలిసి బుధవారం పాలకుర్తికి వచ్చారు. సోమేశ్వర స్వామి అర్చన అనంతరం పాల్కురికి సోమనాథుని విగ్రహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. వెంకటేశ్వర్లు వెంట ప్రఖ్యాత నర్తకి అడుసుమల్లి సుజాత, పోలీస్ ఇన్స్పెక్టర్ గట్టు మహేందర్ రెడ్డి, సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, దేవస్థాన పంచాంగ కర్త మత్తగజం నాగరాజు శర్మ, దేవస్థానం సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, మేరుగు మధుసూదన్ ఉన్నారు.

# ముల్కనూర్ సొసైటీని సందర్శించిన మాల్దీవ్స్ బృందం





భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మాల్దీవుల ప్రజాప్రతినిధుల బృందం పర్యటన రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ, మహిళ స్వకృషి డెయిరీ ని బుధవారం సందర్శించారు. సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సొసైటీ కార్యకలాపాలను, సంఘం అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలను, విత్తనోత్పత్తి విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముల్కనూర్ డెయిరీ పనితీరును, మహిళలు స్వయంకృషితో ఎదిగిన తీరు, పాడి రైతులకు అందించే ప్రోత్సాహకాలను డెయిరీ అధ్యక్షురాలు ధనశ్రీ, జిఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాల ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాల్దీవుల ట్రేట్కనర్ హుస్సేన్ వాది, అడ్మిన్ ఆఫీసర్ ఈమా, ఎన్ ఐ ఆర్ టి కోఆర్డినేటర్ అరుణ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటికి తండ్లాడకుండా చర్యలు తీసుకోవాలి-జడ్పీ సీఈవో పురుషోత్తం..



కేసముద్రం, ఫిబ్రవరి 19: వేసవిలో మనుషులతో పశువులు సైతం త్రాగునీటికి తండ్లాడకుండా చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో పురుషోత్తం ఆదేశించారు.వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఇందిరమ్మ ఇండ్లపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలం లోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శు లు,సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిసిఈఓ పురుషోత్తం మాట్లాడుతూ.. వేసవికాలంలో గ్రామపంచాయతీలలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పశువులకు సైతం కెటేల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో ఎంపీడీవో క్రాంతి, మిషన్ భగీరథ ఏఈ అనూష, మండల పర్యవేక్షకులు సత్య ప్రకాష్,టైపిస్ట్ కృష్ణకుమార్ తోపాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

### - ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి, ఫిబ్రవరి 19 (సూర్య న్యూస్):దంతాలపల్లి మండల పరిధిలోని దాట్ల గ్రామంలో బుదవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రాంపూర్ గ్రామం మరిపెడ మండలంకు చెందిన కుంచం మహేష్ యొక్క టిఎస్ 02 టిఆర్ 2563 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి రెడ్డి పరపతి సంఘం అధ్యక్షుడిగా చల్లా కృష్ణారెడ్డి



గీసుగొండ ఫిబ్రవరి 19 (సూర్య)మండలంలోని కొమ్మాల,విశ్వనాథపురం గ్రామాలకు శ్రీ లక్ష్మినరసింహ స్వామి రెడ్డి పరపతి సంఘం అధ్యక్షుడిగా విశ్వనథపురం గ్రామానికి చెందిన చల్ల కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బొమ్మి నేని రాజిరెడ్డి . కార్యదర్శిగా ఏపూరి నరేష్,సభ్యులు గా తిరుపతి రెడ్డి,మర్కాల లింగారెడ్డి, పులుగు రత్నాకర్ రెడ్డి,గట్టు రాంచంద్రరెడ్డి,మోహన్ రెడ్డి,రసుధ రెడ్డితో పాటు 9 మంది ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తెలిపారు.

# (సిఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ప్రకారం చేయాలి



### -అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మాచారి

### రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ (సూర్య ): సిఎంఆర్ డెలివరీలను షెడ్యూల్ ప్రకారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మాచారి అన్నారు.బుధవారంమహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సాయి, జగదాంబ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మాచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు.ఖరీఫ్ 2024 -25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు.మిల్లులకు సంబంధించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు,



జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు నిత్యం రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తామని ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి...



### కంప్యూటర్స్ లాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

### మైనారిటీ పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

ధర్మసాగర్ ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం కర్ణ పురం గ్రామంలోని మైనారిటీ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలను బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బోర్డుపై లెక్కలు చేయించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు.విద్యార్థులతో కలిసి డిన్నర్ చేశారు. కిచెన్, డార్మెటరీ, టాయిలెట్స్, క్లాస్ రూమ్స్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్న నిర్వహణాధికారుల పట్ల అడిషనల్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రిన్సిపల్ కె.కుమారస్వామి ని అభినందించారు. తదనంతరం అడిషనల్ కలెక్టర్ జూనియర్ కళాశాలను కూడా తనిఖీ చేస్తూ ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడుతూ -ప్రభుత్వ సౌకర్యాలపై ఆరా తీశారు. మెనూ ప్రకారంగా అన్ని సౌకర్యాలు అందుతున్నట్లు చెప్పారు.కళాశాలలో నెలకొన్న వసతులపై ఆరా తీశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందజేస్తున్న ఉచిత విద్య, మెనూ తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్, వంటగది,స్టోర్ రూమ్, డార్మెట్రీలను, పరిశీలించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ పి అనిల్ బాబు , ఎంపీడీవో సంపత్ కుమార్, ఉపాధ్యాయులు సంధ్యారాణి, తహసీయత్ రోజా, పెట్లోజు సోమేశ్వరాచారి, సందీప్, కిరణ్ కుమార్, మహేందర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవి కోసం మంత్రి కొండా సురేఖ ను కలిసిన మహేష్



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 19,నామినేటెడ్ పదవి కోసం నగర పరిధిలోని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ బుధవారం హనుమకొండ రాంనగర్ నివాసంలో అటవీ, పర్యాటక మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు తప్పకుండా ఈ విషయంలో చొరవ తీసుకొని బాధ్యత గల నామినేటెడ్ పదవి ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ డివిజన్ అధ్యక్షుడు పులిచేరి రాధాకృష్ణ. సౌరం అభిలాష్. కోగిల సుధాకర్ పాల్గొన్నారు

# ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి










మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,19,మేజర్ న్యూస్ (సూర్య ):విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.బుధవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాల లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్టడీ అవర్లో ఉన్న విద్యార్థుల దగ్గరి వెళ్లి పరీక్షల సంసిద్ధత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షల పట్ల భయాన్ని వీడి పరీక్షలు అంటే ఒక అవకాశంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు.ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలన్నారు.పరీక్షల సమయం వస్తున్న సందర్భంగా పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహార అందించాలని వారి యొక్క వ్యక్తిగత, విద్య తదితర అంశాలు వివరాలపై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.వసతి గృహంలోని పరిసరాలను ప్రతినిత్యం సానిటేషన్ చేస్తూ ఉండాలని,స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నారు.భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలన్నారు.

# రైతన్నకు నీళ్ల గోస.. ఎండుతున్న పంటలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య):యాసంగిలో సాగైన పంటలకు నీటి తడులు అందించలేక అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. చేతికి వస్తుందన్న పంట కండ్ల ముందే నీళ్లు లేక నెర్రెలు బారుతున్న పొలాలతో రైతులకు భంగపాటు తప్పడం లేదు. మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు బుధవారం మీడియాతో తమ గోడు వెల్లబోసుకున్నారు. ధర్మసాగర్ దేవాదుల ప్రాజెక్టు నార్త్ కెనాల్ నీళ్లు భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్, కొత్తపల్లి వరకు అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులను నియమించిన ఫలితం లేదని వాపోతున్నారు. ధర్మసాగర్ బండు నుంచి 23 కిమీ వరకు నార్త్ కెనాల్ 18 కిమీ వరకు లైనింగ్ కంప్లీట్ చేసిన వాటర్ చివరి వరకు రావడం లేదన్నారు. పంటలు ఎండుతున్నాయని, చివరి వరకు నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.